హైదరాబాదు స్టేటురుణాలు:- 4 శాతం (1987) 97-00 (1968) 97-00

డిబెంచర్లు:- తుంగభద్రా ఇండస్ట్రీస్ 7 శాతం (1974) 900-00.

ప్రైవేటుస్ షాటాల జాబితా:- నిజాంషుగర్ 5 శాతం 17-50, నిజాం షుగర్ 4 శాతం 14-02. సిర్పూర్ పేపర్ 6 శాతం 76-52 వీరి సిల్క్ 6 శాతం 125-00. వజీర్ సుల్తాన్ 7 శాతం 82-00, వస్త్రం సిమెంట్ 9 8 శాతం 92-55. ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 9.3 శాతం 100-00, సూర్యలక్ష్మి షాటాస్ 9-5 శాతం 100-00. అంధ్రాభాంధి 9-5 శాతం 100-00. తెలంగాణా స్పిన్నింగ్ 9-3 శాతం 10-00, విజయా స్పిన్నింగ్ 9.5 శాతం 100-00 ఆంధ్రా షాటాస్ 75-00

రైల్వేలు:- ఎస్. ఎస్. రైల్వే 5 శాతం 210-00 ఎస్. ఎస్. రైల్వే 6 శాతం 220-00.

యూనిట్ రేటు

బొంబాయి. మే 25

రేపటిరోజున యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ రేటు.

అమ్మకపు రేటు 10-70.

తిరిగి కొనుగోలు రేటు 10-20.

మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజి

మద్రాసు. మే 25

నేడు మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం బాగా జరిగినా ధోరణి మాత్రం మిశ్రమంగానే కొనసాగింది.

ప్లాంటింగ్స్‌లో బ్లూమౌంటెన్స్ కొచ్చిన్ మలబార్స్ షాటాలలో తగ్గుస్థాయిలో మద్దతులభించగా పెరియకరమలై షాటాలధర 4-56వద్ద నిలవంగా ముగిసింది.

లెక్ స్టయిల్స్ జాబితాలో లక్ష్మి మిల్స్ షాటాలధర 50 పైసలు తగ్గింది

మిశ్రమజాబితాలో బ్లాక్ బిలాండ్స్ షాటాలు నిన్నటి రోజున కోల్పోయిన 5 పైసలను నేడు తిరిగి కర్తి చేసుకున్నాయి.

బాయిదా జాబితా:-

దక్కన్ సుగర్స్ 6 97. బ్లూమౌంటెన్స్ 2-02, కొచ్చిన్ మలబార్స్ 6-85 కవ్వాలిటెడ్ కాఫీ 32-50. కాస్టర్ లాసీ వ్యాలీ 3-45, పెరియకరమలై 4-56, లక్ష్మి 102-50, మదురమలై 31-00 సౌత్ ఇండియా విస్కోస్ 112-00 తిరువాన్కూరు రేయాన్స్ 16-85 అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 17-40 అశోక్ లిల్యాండ్స్ 5-80 బాల్మియా సిమెంట్స్ 12-20 ఇండియా సిమెంట్స్ 4-92; మెటూరు కెమికల్స్ 11-[illegible].

నగదు జాబితా:- సెక్యూరిటీలు:- భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1985) 98-00. 4 1/2 శాతం (99-90) మద్రాసు ప్రభుత్వ రుణాలు 4 1/4 శాతం (1970) 92 75 4 1/4 శాతం (1972) 88-25 4 1/2 శాతం (1974) 83-00

షాటాలు;- ఇండియన్ బ్యాంకు 141-00, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 130-00, పంజాబ్ నేషనల్ బ్యాంకు 23-98

ముగింపు ధరలు:- ఆంధ్రా 9-78 కావేరి 87-00. ఇ ఐ డి. 30-25 కె సి పి. 22-25 మైసూరు 11-15.

రబ్బర్స్:- కైలాస్ 4-20. మలంకరా 18-87, కొచ్చిన్ 27-75; వైకుంఠం 88-00

టీ:- దేవసోలా 23-10 హైలాండ్ రియా 13-25. హైల్యాండ్ 16-85 కాన్సుఖ్ 24-75 పార్క్ సైడ్ 26-00 పిరి మేడ్ 26-25 యునైటెడ్ నీలగిరి 20-85.

కాఫీ:- కాఫీల్యాండ్స్ 28-12 కాఫీదర 11-76.

లెక్ స్టయిల్స్:- బెగుళూరు వులెన్స్ 245-00. బకింగ్ హామ్ 226-00 కోయంబత్తూరు షాటన్ 145-00. కోయంబత్తూరు పయోనీర్ 175-00 ధనలక్ష్మి 172-00 మెట్టూర్ 166-00 ప్రీమియర్ 248-00 రాజలక్ష్మి 77-25, భారత 178-50, వెంకటేశ్వర 134.00.

సిమెంట్స్:- ఒరిస్సా 11-87.

కెమికల్స్:- ప్యాట్స్ 4-25, తిరువాన్కూరు కెమికల్స్ 18-50

టాప్సోవ్స్:- స్టాండర్డ్ మోటార్స్ 10-00 ట్యూబ్ ఇన్వెస్ట్ మెంట్స్ 175-00

మిశ్రమ జాబితా:- బిన్ని 278-30 కార్బొరండమ్ 175-20. మద్రాసు రబ్బర్ 8-77 ప్యారిస్ కన్వెక్టరీస్ 3-30. బ్యాటరీ ఇండియా 116-60. లెక్స్‌టూల్స్ 95-00, యునైటెడ్ బ్రెవరీస్ 22-50 వెస్టర్న్ ఇండియా ప్లయిఉవ్స్ 182-00.

నూనెగింజల మార్కెట్

బొంబాయి, మే 25

నేడు బొంబాయి నూనెగింజల మార్కెట్‌లో తగ్గుదల ధోరణి నేడు కూడా కొనసాగింది. మొత్తం మీద అముదాలలో వెయ్యిక్వింటాళ్ల వ్యాపారం జరిగింది

అముదాలు (సెప్టెంబరు) ప్రారంభ ధర 120-62 ముగింపుధర 119-75

వేరుశెనగ రెడీ 102-00 వేరుశెనగ నూనె రెడీ 45-50. అవిసెలు (జూన్) 141-50 అవిసెలు (సెప్టెంబరు) 145-75

హైదరాబాదు, మే 25

రెడీధరలు:-

అముదాలు 135-00

అముదం 81-00

వేరుశెనగ కెర్నెల్ 174-00.

వేరుశెనగ నూనె 46-00

వేరుశెనగ కేకు 41-85

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి. మే 25

ముగింపుధరలు

స్టీల్స్:- టాటా ఆర్డినరీ 152-00, ఇండియన్ బరన్ 27-20.

లెక్ స్టయిల్స్:- బొంబాయి డైయింగ్స్ 66-30 సెంటల్ ఇండియా 52-00, వంచరి 537-00 ఇండియా యునైటెడ్ ఆర్డినరీ 6-32 ఇండియా యునైటెడ్ వాయిదా 0-82, కోహినూర్ 255-50, స్టాండర్డ్ 409-00, స్వదేశి 200-00.

మిశ్రమ జాబితా:- అపోసియేటెడ్ సిమెంట్ కంపెనీ 148-50. బేలాపూర్ సుగర్స్ 172-00 బొంబాయి బర్మా పాతది 48-20. బి. బి. పెట్రోల్ 1-84, ఇండియన్ టాపర్ 8-26, నేషనల్ రేయాన్స్ 460-00. హిందుస్తాన్ మోటార్స్ 17-60, ప్రీమియర్ ఆటో 84-50. ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 256-00 సిండియా 12-72 టాటా కెమికల్ 20-12 టాటాలోకోమోటివ్స్ 247-50 వోల్టాస్ 229-00 ముకుంద్ బరన్ 14-26 ఖటావ్ 145-00 టాటామిల్స్ 38-00 ఒరిస్సాసిమెంట్ 11-52 శివరాజ్‌పూర్ 14-52 టాటా అయిల్స్ 50-50 బాల్ చంద్ నగర్ 140-50 విమ్‌కో 208-00.

ప్రత్తి మార్కెట్

బొంబాయి. మే 25

బొంబాయి ప్రత్తిమార్కెట్ వ్యాపారంలో మందకొడి ధోరణి నేడు కూడా కొనసాగింది. (మే) డెలివరీ 910-00 వద్ద ముగిసింది. మొత్తం మీద వెయ్యి బేళ్ళ వ్యాపారం జరిగింది.

ఐ.సి.సి. విదర్భ ఎమ్. పి. వీర్ వార్ (ఆగస్టు) ప్రారంభధర 903-00 కనిష్ఠ ధర 907-00 ముగింపు ధర 907-25

బొంబాయి మార్కెట్

బుధవారం, 25-5-1966

వెండి రెడి	847-00
బంగారం	480-00

అనంతపురం కాటక ప్రాంతాలలో బావుల త్రవ్వకానికి ఏర్పాట్లు

భారత్ సేవక్ సమాజ్ రాష్ట్రీ శాఖ కార్యదర్శి వెల్లడి

కర్నూలు మే 25

భారత్ సేవక్ సమాజ్ రాష్ట్రీశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. సుల్తాన్ హైదరాబాదు నుండి నేటి 12వ తేదీన 19వ తేదీవరకు అనంతపురం కర్నూలు జిల్లాలలోని కరువు ప్రాంతాలలో పర్యటించి అయా గ్రామాలలో కాటక పరిస్థితులను పరిశీలించారు 12వ తేదీన ఆయన అదవాని, శాలూరాలలోని పెద్ద తుంబళం చిన్న తుంబళం గ్రామాలను సందర్శించారు. చిన్న తుంబళం గ్రామంలో గ్రామీణ వైద్యశాలకు ప్రారంభోత్సవం చేసారు మర్నాడు అనంతపురం జిల్లాలోని ఉరవకొండ. తిమ్మాపురం కోడేరు లలోని లోక కార్య క్షేత్రాలను రాయదుర్గం తాలూకాలోని కొట్టాల లత్కపల్లి హామిడి కలూరు మొదలైన గ్రామాలను సందర్శించి కరువు పరిస్థితుల దృష్ట్యా స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలను అవగతం చేసుకొన్నారు అయా గ్రామాలలో జరిగిన సభలలో శ్రీ సుల్తాన్ ప్రసంగిస్తూ కరువు నివారణకు ప్రభుత్వం గైకొంటున్న చర్యలను భారత సేవక్ సమాజ్ చేస్తున్న కృషిని వివరించారు కాటక ప్రాంతాలలోని ప్రజలకు వలసిన సహాయాన్ని భారత్ సేవక్ సమాజ్ అందచేయగలదని ఆయన హామీ యిచ్చారు.

గాంధి శతజయంత్యుత్సవ సంఘం తోడ్పాటుతో కర్నూలు, కడప అనంతపురం జిల్లాలలోని మంచినీటి ఎద్దడిని తొలగించడానికి సమాజ్ కృషిచేస్తుందని నిటిరోజ పర్యటిస్తున్న ప్రాంతాలలో 600 మంచినీటి బావులను త్రవ్వించడానికి ఏర్పాటుజరుగుతున్నట్లు శ్రీ సుల్తాన్ వెల్లడించారు. ఉరవకొండలో స్థానిక పంచాయతీ అధ్యక్షుడు శ్రీ చిటూ వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు బందు వేలమంది పైగా సభకు హాజరైనారు.

శ్రీ సుల్తాన్ కర్నూలు పట్టణంలోని లోకకార్య క్షేత్రాన్ని మహిళా సమాజాన్ని దానికి సంబంధించిన బాల్వాడీ కేంద్రాన్ని సందర్శించారు లోకకార్య క్షేత్రములోని పైలరింగ్ ఉపాధ్యాయిని శ్రీమతి అమ్మాయమ్మ బాల్వాడీ కేంద్రం ఉపాధ్యాయిని శ్రీమతి వెంకటరమణమ్మ, లోక కార్యక్షేత్రం కమిటీ సభ్యులు శ్రీయుతులు డి ముసుసూ. మితిక్కయ్య సంస్థ కార్యకలాపాలను పాల్గొన్న వివిధ వివరించారు. లోకకార్యక్షేత్రంలో జరిగిన సమాజ్ కార్యకర్తల సమావేశంలో శ్రీ సుల్తాన్ ప్రసంగిస్తూ విశేషాలను విస్మరించి సేవాదృక్పథంతో సమాజ్ అభ్యున్నతికి కృషిచేయాలని అవసరమైనప్పుడు కాటక ప్రాంతాలకు వెళ్ళి అక్కడి ప్రజలకు సేవ చేయాలనీ ఉద్బోధించారు సమావేశానికి శ్రీ యం. శేషన్న అధ్యక్షత వహించారు. శ్రీ సుల్తాన్ జరిపిన పర్యటనలో శ్రీయుతులు యం. శేషన్న టి. జి తిమ్మయ్యసెట్టి యం. సుబ్బారావు, పి. హనుమంతప్ప సేతుమాధవన్ ఐ. ఓబయ్య అయన వెంట వున్నారు.

చమురు సరఫరాలో లోపంవల్ల వ్యవసాయ పనులకు ఆటంకం

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ అధ్యక్షుని విమర్శ

హైదరాబాద్ మే 25 యు ఎన్ ఐ. రైతులు డీజిల్ ఆయిల్ సంబంధించి లోపభూయిష్ఠంగా ఉండడంవల్ల వ్యవసాయ పనులకు తీవ్రంగా అంతరాయం కలుగుతున్నదని మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. కె. రెడ్డి నేడు ఒక ప్రకటన చేసారు

జిల్లా కాలూకా కేంద్రాలలో మాత్రమే చమురు సరఫరా చేయడంవల్ల గ్రామాల నుండి రైతులు అంత దూరం రాలేకుండా ఉన్నారు ఎన్నో గ్రామాలు అసలు కిరసనాయిలు కే పోయేలేదు

ఎవరికైనా అంత అవసరమైతే ప్లాకు మార్కెట్ లో కొనుగోలు చేసుకోవలసి వస్తున్నది కాబట్టి మూడు వేల నుండి

తొమ్మిదవ ఆంధ్రప్రదేశ్ వైద్యమహాసభ

అనంతపురం మే 25

తొమ్మిదవ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాన్ఫరెన్సు జూన్ నెల 26వ తేదీనుండి 28వ తేదీవరకు ఇక్కడ జరుగుతుంది డాక్టర్ హెచ్. ఎం రావు అధ్యక్షుడుగాను డాక్టర్ వి కె. రాజారామారావు కార్యదర్శిగాను ఒక ఆహ్వాన సంఘం యేర్పడింది. కాన్ఫరెన్సు ఇండోర్ కాలేజిలో యేర్పాటు చేయబడింది ఆరోగ్య శాఖామంత్రులు శ్రీ యార్లగడ్డ శివరామప్రసాదు మహాప్రభు ప్రారంభోత్సవం జరుపుతారు ఆరోగ్య శాఖ డైరెక్టరు డాక్టర్ ఎ టి ఎ. అబుల్ కాదర్ సెంటిఫిక్ సెషన్సు ప్రారంభోత్సవం జరుపుతారు అనేక మంది ప్రసిద్ధులైందిన డాక్టర్లు వైద్యశాస్త్రానికి సమర్పించడమేకాకుండా వర్క్షాప్‌లు పాల్గొనబోతున్నారు

బాటక విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీ రొద్దం హనుమంతరావు. విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనాలిస్తారు ఆఖరిదినమున స్పెషల్ బస్సులో తుంగభద్ర ప్రాజెక్టు పాలిపిథిలాలను చూపించు యేర్పాట్లు కూడా జరుగుతున్నవి

కానుకగా 200 టన్నులు బియ్యం ఇరాన్ నుండి ఎగుమతి

న్యూఢిల్లీ, మే 25 (యు. ఎన్. ఐ)

భారతదేశానికి ఇరాన్ నిరాకరించ వస్తున్న 200 టన్నులు బియ్యం పరకు ఈ నెల 27వ తేదీకి బొంబాయికి చేరుతుందని, నేడు అధికార ప్రకటన వెలువడింది

ప్రపంచ తుడ్యాధా నివారణోద్యమానికి నెల దిన ఇరాన్ జాతీయకమిటీ భారతదేశానికి కానుకగా పంపడానికి అంగీకరించిన 500 టన్నులు బియ్యపు సరుకులో ఒక భాగంగా యి ప్పు డు బియ్యం ఎగుమతి చేశారు.

ప్రత్యేక కొంకణ రాష్ట్రం ఏర్పాటుకు సిక్వేరా అభ్యర్థన

త్వరలో ఉద్యమం ప్రారంభించ దలచినట్టు ప్రకటన

హైదరాబాద్ మే 25 (ఎ.ఎన్.ఎస్)

"తక్షణమే గోవారాష్ట్రం. త్వరలో కొంకణ రాష్ట్రం"-నినాదంతో ఉద్యమం సాగించదలచినట్టు గోవా అసెంబ్లీలోని ప్రతిపక్షం "యునైటెడ్ గోవన్స్" పార్టీ నాయకుడు డాక్టర్ జాక్ డీసిక్వేరా నేడు ప్రకటించారు

ఉద్యమం శాంతియుత ప్రజాస్వామిక పద్ధతులపై సాగగలదని ఆయనఅన్నారు మహారాష్ట్రలోని పూంతకవాడీ, రత్నగిరి జిలాలు, మైసూరులోని ఉత్తర దక్షిణ కెనరా జిల్లాలు. కేంద్ర పాలిత గోవా ప్రాంతంతో కొంకణ రాష్ట్రం ఏర్పడాలని ఆయన సూచించారు.

కొంకణ రాష్ట్రమే ఎర్పడితే ఈ రాష్ట్రం విస్తీర్ణం 15000 చతురపుమైళ్లు జనాభా 16 లక్షలు ఉంటుంది. మాతన రాష్ట్రానికి ప్రత్యేక రాష్ట్రంగా ఉండడానికి కావలసిన అన్ని స్తోమతలూ ఉన్నాయని శ్రీ సిక్వేరా అన్నారు.

ప్రత్యేక కొంకణ రాష్ట్ర కాపాలన్న ప్రత్యేకఅభ్యర్థనను శ్రీ మొరార్జీ దేశాయి. శ్రీ ఎస్. కె. పాటిల్ శ్రీ ఎస్. నిజలింగప్ప. శ్రీ హెచ్. వి కామత్ మొదలైన జాతీయ నాయకులు కూడా సమర్థిస్తున్నారని శ్రీ సిక్వేరా వెల్లడి చేసారు.

కొంకణ రాష్ట్రమే గనక ఏర్పడితే తాను దానిని సమూలా రాష్ట్రం చేయగలనని ఆయన అన్నారు.

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు ఆహ్వానంపై తాను ఏ. ఐ. సి. సి పని పనులకు వెళ్లానని కూడా శ్రీ సిక్వేరా తెలిపారు.

పనుల సందర్భంలో ప్రధాని కాంగ్రెసు అధ్యక్షుని, ఇంకా ఇతర నాయకులను కలుసుకొని తమ అభ్యర్థనను గురించి తెలియజేశానని ఆయన తెప్పారు.

కరీంనగర్ మార్కెట్ కమిటి కార్యాలయం భవన ప్రారంభోత్సవం

కరీంనగర్ మే 25

స్థానిక పెద్దపూర్ గంజిలోని నిర్మించిన కరీంనగర్ మార్కెట్ కమిటి కార్యాలయం మాతన భవనానికి రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ శ్రీ కె సుబ్బారావు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు ఈ కరీంనగర్ జిల్లా పరిషత్ శ్రీ కె చొక్కారావు వహించారు తర్వాత రావు గంజిలో ఏర్పాటైన కూలర్‌కు ప్రారంభోత్సవ చేసారు

కరీంనగర్ మార్కెట్ కమిటి అధ్యక్షుడు ముఖ్య అతిథికి తదితరులకు స్వాగతం చెప్పారు శ్రీ పాపయ్య వందనసమర్పణ చేశారు

మోటారుబోట్ల కర్మాగార సిబ్బంది జీతాలు పెంచాలని విజ్ఞప్తి

కాకినాడ మే 25

ఇటీవల ఇక్కడ జరిగిన రాష్ట్ర మత్స్య పరిశ్రమ శాఖ బోట్ యార్డు కార్మికులసంఘ నిర్వాహక సమావేశానికి డా. హనుమేన్ అధ్యక్షతన హనుమాన్ వాడలో మోటారు బోట్లు తయారు చేసేసంస్థ గురించి (పస్తావించిరాష్ట్ర) లో ఈ బోట్లు ఉత్పత్తి చేయు పరిశ్రమ ఇది ఒక్కటే నన్నారు మోటారు బోట్లను మత్స్యపరిశ్రమ శాఖ పెట్టిన గ్రాంటుతున్న విద్యార్థులు ఉపయోగిస్తున్నట్లు ఆయన తెలిపారు

ధదల పెరుగుదలదృష్ట్యా బోటు యార్డు కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలను డా. హనుమేన్ పేర్కొని వీటిని వెంటనే పరిష్కరించడానికి చర్యలు గైకొనవలసిందని ప్రభుత్వాన్ని కోరారు

బోటు యార్డు కార్మికులకు తరగతి వారిగా జీతాలు స్కేళ్ళను కరువుభత్యాన్ని పెంచాలని, ఇప్పుడు ఇస్తున్న వేతనాలను 25 శాతం మేరకు పెంచాలనీ మాదేశ ప్రభుత్వాన్ని కోరింది రెండు నెలలు సర్దిసు పూర్తి చేసిన బోటుయార్డు కార్మికుని ఉద్యోగాన్ని ఖాయం చేస్తూ సెన్సస్, గ్యాట్యూటీ, పావిడెంట్ ఫండ్ మొదలైన సౌకర్యాలను కల్పించాలనీ 1961 నుండి బోనసు ఇవ్వాలని సమావేశం విజ్ఞప్తి చేసింది

కలరాసోకి ఒకని మరణం

హైదరాబాద్ మే 25 (ఎ.ఎన్ ఎస్)

నల్లగొండ జిల్లా ఇదికుడ గ్రామంలో కలరా వ్యాధిసోకి ఒక వ్యక్తి మరణించాడు. గ్రామంలోని ఇంకా అనేక మందికి వ్యాధి సోకినదని నల్లగొండ నుండి వైద్య సిబ్బంది ఆ గ్రామానికి వెళ్ళినదని నేడిక్కడకు సమాచారం అందినది,

పచ్చేనెల 2న వైశ్యహాస్టల్ రజతోత్సవాలు

హైదరాబాద్, మే 25 (ఎన్ ఎస్)

కాచీగూడాలోని వైశ్య హాస్టల్ రజతోత్సవాలు ఈనెల 2వ హాస్టల్ ఆవరణలో జరుగుతాయి. రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఉత్సవాలను ప్రారంభిస్తారు. ఉత్సవ సభకు హాస్టల్ అధ్యక్షుడు కాసన సభ్యుడు శ్రీ కొత్తూరి సీతయ్య గుప్త అధ్యక్షత వహిస్తారు

ఉదయం 6-30 గంటలకు జరిగే యజ్ఞంతో హాస్టల్ రజతోత్సవ కార్యక్రమాలు ప్రారంభమౌతాయి శ్రీ బూరుగు ఓంకారం శ్రేష్ఠి వాసవి సభాశాన్ని ఆవిష్కరిస్తారు.

శ్రీ కైలాస శరభయ్య లైబ్రరీ హాలుకు శ్రీ దండు అగయ్య మీటింగు హాలుకు శ్రీయుతులు అమ్మనబోలు రామయ్య శ్రేష్ఠి. బి. నారాయణశెట్టి ప్రారంభోత్సవం చేస్తారు. రాయ్ సాహెబ్ శ్రీ సి. కె. దూర్వాసులు భోజనశాలకు రాష్ట్ర కార్మిక, రవాణా సమాచార శాఖల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ప్రారంభోత్సవంచేస్తారు.

బండరావిరాల గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నికలు

హైదరాబాద్, మే 25

హైదరాబాదు తూర్పు జిల్లాలోని బండరావిరాల గ్రామ కాంగ్రెస్ కమిటీకి గత ఆదివారంనాడు జరిగిన ఎన్నికలలో ఈ క్రిందివారు ఎన్నికైనారు.

అధ్యక్షుడు; శ్రీ బి. ఈశ్వరయ్య కార్యదర్శులు శ్రీ యస్. సత్యనారాయణ. శ్రీ యస్. దశరథరాములు కోశాధికారి శ్రీ పి నరసింహా కార్యవర్గ సభ్యులు శ్రీ న లింగారెడ్డి శ్రీ డి. రామిరెడ్డి పి. కృష్ణమూర్తి శ్రీ డి. ఎల్లయ్య, శ్రీ చింతల విఠలయ్య.

ఉత్తమ చిత్రాలకు రాష్ట్రపతి అవార్డుల బహూకరణ

న్యూఢిల్లీ మే 25 (యు. ఎన్. ఐ)

దేశంలో కూడా ప్రమాణాలను తీసుకురావడానికి చలనచిత్రాలు సమర్థవంతమైన సాధనాలని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు

1965లో ఉత్తమ చిత్రాలుగా ఎన్నికైన పిల్మ్‌లకు రాష్ట్రపతి అవార్డులను బహూకరించి చిన అనంతరం ప్రసంగిస్తూ శ్రీమతి గాంధీ పై విధంగా అన్నారు దేశ సమైక్యతాసాధనలో చలనచిత్రాలు నిర్వహిస్తున్న పాత్రను ఆమె ప్రశంసించారు చలనచిత్రాలు కేవలం వినోదం కల్పించే సాధనాలుగా మాత్రమే కాక విద్యాబోధనకు దేశ సమైక్యతకు కృషి చేయాలని ఆమె ఉద్బోధించారు.

విజ్ఞానభవన్ ఆడిటోరియంలో జరిగిన అవార్డుల బహూకరణోత్సవానికి దేశం నలుమూలల నుండి అనేక మంది కళాకారులు నిర్మాతలు నటీనటులు ఫిలిమ్ దర్శకులు ఉన్నతాధికారులు హాజరైనారు.

కేవలం ఉత్తమ కళా బంధాలుగా నిర్మించిన చిత్రాలకు ప్రజాదరణ లభించడంలేదని ఉత్తమ ప్రమాణాలతో తీసిన చిత్రాలను ప్రోత్సహించడానికి యీ అవార్డులపథకం ప్రవేశపెట్టారని ఆమె అన్నారు. "చమేలీ" నవలను ఆమె ప్రశంసించారు.

సమాచార ప్రసార శాఖల మంత్రి డాక్టర్ రాజబహదూర్ మాట్లాడుతూ ఫిలిమ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులను గూర్చి ప్రస్తావించారు. ఇబ్బందులు తొలగించడానికి ప్రభుత్వం గైకొంటున్న చర్యలను. ప్రభుత్వ పరిశీలనలోఉన్న ప్రతిపాదనలను గూర్చి ఆయన క్లుప్తంగా వివరించారు.

ఫిలిమ్ కళాకారులు నిర్మాతల విశాలాలతో ఫిలిమ్ పరిశ్రమ అభివృద్ధికై ఒక నిధిని ఏర్పాటు చేసే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి చెప్పారు

"పథేర్ పాంచాలి" నిర్మాతకు జాతీయ సమైక్యతా పతకం బహూకరించినప్పుడు సభికులు కరతాళ ధ్వనులు చేసారు. నిర్మాత తనకు లభించిన 20 వేల రూపాయల నగదు బహుమతిలో 5 వేల రూపాయలు వ్యర్థియభాన్‌సింగ్ వృద్ధ మాతకు ఇస్తున్నటు ప్రకటించారు పేది పైన ఆసినురాలైన ఆమెకు ప్రధాని ఇందిరా 5 వేల రూపాయలు బహుకరించినప్పుడు అవృద్ధిమతి తన ఆశ్రు పూరితహృదయాలను తుడుచుకున్నారు.

టి. బి. శానిటోరియం సలహాసంఘ సమావేశం

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్నం మే 25

టి బి శానిటోరియం సలహా సంఘం సమావేశం హైదరాబాద్ కలెక్టరు శ్రీ కె రామదేవరావు అధ్యక్షతన ఈనెల 24 వ తేదీనాడు జిల్లాకలెక్టరు కార్యాలయంలో జరిగింది

హాస్పిటల్ ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను సలహాసంఘం పరిశీలించింది. ప్రమాద స్థితిలో ఉన్న రోగులకు ఇచ్చే ఆహార పదార్థాల ప్రమాణాన్ని పెంచాలని హాస్పిటల్ రోగుల నిమిత్తం కూరలు పండు మొదలైన వాటిని హైదరాబాద్‌లో కరీదు చేయాలని నిర్ణయించారు.

హైదరాబాద్ జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం భోజిరెడ్డి పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ ముద్దా వీరమల్లప్ప ఆర్. డి. ఓ. శ్రీ మహబూబ్ అలి టి. బి. శానిటోరియం సూపరింటెండెంటు డాక్టర్ పి. ఇతర సభ్యులు హాజరైనారు.

రోగులకు నరవలాచేసే మందులను పరిశీలించడానికి దిగువ పేర్కొనిన సభ్యులతో ఒక ఉపసంఘం ఏర్పాటు చేశారు. ఆర్. డి. ఓ. శ్రీమహబూబ్ అలి, టి బి. శానిటోరియం సూపరింటెండెంటు డాక్టర్ పి. సభ్యుడు-శ్రీవిశ్వనాథం

తిరుచానూరు పంచాయతీ భవనానికి మంత్రి ప్రారంభోత్సవం

హైదరాబాద్ మే 25 (ఎ ఎన్ ఎస్)

దేశంలో ఒక్క పూరిగుడిసెకూడా లేనిదాడు దారిద్ర్యం అంతరించిపోతుందని విశ్వసిస్తున్నట్లు పంచాయతీ శాఖ మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య రేపటి శుక్రవారంనాడు తిరుపతికి మూడుమైళ్ళ దూరంలో ఉన్న తిరుచానూర్‌లో గ్రామ పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం జరుగుతూ చెప్పారు.

తిరుచానూర్‌లో మంచినీటి సరఫరా పథకం అమలు పరిచడానికి 2 6 లక్షల రూపాయలు మంజూరుచేయాలని పంచాయతీ చేసిన అభ్యర్థనకు సమాధానంగా తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి ఆదాయం 26 కోట్ల రూపాయలు ఉన్నదని సమీప భవిష్యత్తులో ఈ రాబడి 5 కోట్లకు పెరగగలదని అన్నారు.

మామిడితోట తగాదాలో ఒక స్త్రీ మరణం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 25

పశ్చిమ గోదావరిజిల్లా నందంపాటి గరువు గ్రామంలో గత ఆదివారంనాడు మామిడితోట వివాదాన్ని పురస్కరించుకుని జరిగిన కొట్లాటలో ఒక స్త్రీ మరణించగా మరొకవ్యక్తిగాయాలు తగిలాయి నరసి హామూర్తి అనేవ్యక్తిని గానవతమ్మను ఐదుగురు వ్యక్తులు ముక్కలుగా నరికి పొడిచారని పేదిక్కడకు అధికార సమాచారం అందినది.



అందమైన డిజైను అసమాన సాంకేతిక నైపుణ్యత
సరితూగే అద్భుత కలయిక
ఓరియంట్
అంబాసడర్ అసిలేటింగ్
2 ఎండ్లు గ్యారంటీ
ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లిమ్. కలకత్తా-54.
డిస్ట్రిబ్యూటర్లు : మైసూరు-గోవాలకు: హిందుస్తాన్ డిలర్స్ లిమిటెడ్ కింగ్‌కోఠిరోడ్ బెంగుళూరు ఫోన్. 70272
*తెలంగాణాకు (ఆంధ్ర) ప్రాంతాలకు: 4-8 389 సుల్తాన్ బజార్, హైదరాబాదు ఫోన్: 43455 మరియు
పాత ఆంధ్రకు: రామ్‌గోపాల్ పిఎ, విజయవాడ ఫోన్: 2691.

కావలెను

పాపులకు సరిపడు అమ్మడానికి సైకిల్ సేల్స్‌మెన్ కావలెను. జీతం సెక్యూరిటీ రు. 200/-ఇవ్వాలి. దరఖాస్తులను శ్రీ టి. కె. మొదలియార్ లిలక్ రోడ్, హైదరాబాద్ చిరునామాకు పంపండి. (ఆర్ 8748)

సవరణ

4-5-66 తేదీ "ఆంధ్ర భూమిలో" 8వ పేజీ 1వ కాలమ్ ప్రచురించిన ప్రకటనలోని సెం కి లంటములో మీర్ చౌక్ హైదరాబాదు ఉస్మాన్ ముందు జాబితాలో పి. ఓ అని చేర్చి చదువుకొనవలెను.

ది అల్యూమినియం ఇండస్ట్రీస్ లి., రామచంద్రపురం. హైదరాబాద్-32

కావలెను

ఉద్యోగులు-2 ఖాళీలు

యోగ్యతలు:

ఎస్.ఎస్.సి. లో ఐ. టి. ఐ. వారిచ్చిన సర్టిఫికేట్.

అనుభవము:

కనీసం 2 సం॥ అనుభవం వుండాలి.

వయస్సు:

30 సం॥ల లోపు వయస్సు వుండాలి

వేతనం స్కేలు:

రు. 65-7-156

ప్రొబేషన్ కాలం:

ఒక సం॥రం.

ఎన్నికలో బడిన వారు ధృవపత్రాలు బడిన తరువాత ఇవ్వబడునట. స్కేలు రు. 83 కలుపుకుని. ప్రొబేషన్ పూర్తి. ఇన్సెంటివ్ బోనస్ వాష్ లోనసులను భాండాగారానికి అర్హులగుదురు.

విద్యార్హతలు అనుభవము వయస్సు మొదలైన వివరాలతో దరఖాస్తులను ప్రొఫెక్టు సూపరింటెండెంట్ వారికి ఆ॥ప్రకటన వెలువడిన తేదీ నుంచి పదిరోజులలోగా అందేటట్లు పంపాలి.

(ఆర్ -8746)

నోటీసు

1963 ఆంధ్రప్రదేశ్ వ్యాపారేతర కంపెనీల చట్టములో కలిపి చదువబడిన 1956 కంపెనీల చట్టములోని 26వ విభాగమును పురస్కరించుకొని. ఈ క్రింది పేరుతో ఒక సంస్థ ఏర్పడనున్నదని అదే రోజు లైసెన్సుకొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు ఒక దరఖాస్తు పెట్టుకొనబడినదని ఇందు మూలముగా తెలియజేయడమైనది

"మధుమాధవ విలేజ్ ఇండస్ట్రీస్ అపోసియేషన్, 3-6-797 కింగ్ కోఠి రోడ్డు, హైదరాబాదు. ఆంధ్ర ప్రదేశ్ లో ప్రమోటరు ఎస్. కె. భద్రయ్య "లేక "వర్కింగు పేటు లిమిటెడ్" లేక "వర్కింగు పేటు లిమిటెడ్" అను మాటలు చేర్చుకుంటూ పరిమితపూచీతో ఒక కంపెనీగా రిజిస్టరు చేయబడవచ్చును.

ఈ ప్రాంతములో ప్రయోగాత్మక దీక్షగానున్న. ప్రకృతమైన ఆర్థిక జీవన స్థితిగతులను మప్రతిష్ఠితంచేసి ప్రజలు అధికసంఖ్యలో అట్టి కార్యక్రమములను అలవరచుకొనుటలో వారికి తోడ్పడి ఉద్దేశంతోను, ఆ ప్రాంతంలో సర్వోదయ సిద్ధాంతమును బాగా గ్రామీణ పరిశ్రమలను ప్రచారము చేయుట ద్వారా సమ సమాజ నిర్మాణమే ప్రధాన ఆశయం;

పై పేర్కొనబడిన కంపెనీ మెమొరాండం మరియు ఆర్టికిల్స్ ఆఫ్ అసోసియేషన్‌లో ప్రజలకు తెలియవలసిన వాని కొరకు పై చిరునామాలో చూడవచ్చును. వాని దరఖాస్తును అక్షేపించు ఎవరేని వ్యక్తి ఎవరో గుర్తు. కంపెనీ లేక కార్పొరేషను ఆర్టికిల్సు ప్రచురణ తేదీ నుండి ముప్పది దినములలోగా హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమల శాఖ ఉప కార్యదర్శికి తెలియజేయవలెను. అక్షేపణ ప్రతిరోజ వానిని హైదరాబాదులోని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వ్యాపారేతర కంపెనీల రిజిస్ట్రారుకు కూడ పంపవలెను.

(KUCHI)

నేడే చూడండి!

నవరాత్రి

బసంత్ * అలంకార్

హైదరాబాద్ సికిందరాబాద్

శో॥టలు 2.30 6.00, 9.30

రామా పిక్చర్ హ్యాలెస్

కరంగలీ నిజామాబాద్

—నవయుగ

గోవధ సంపూర్ణంగా నిషేధించాలి

శ్రీమతి ఇందిరా గాంధీకి గోసంరక్షణ కమిటి విజ్ఞప్తి

కొంగాయి. మే 26 (యు.ఎన్.ఐ)

గోవధను సంపూర్ణంగా నిషేధించడంద్వారా గోవంశరక్షణార్థమై నిరవధిక నిరాహారదీక్షను జరుపుతున్న మహాత్ముల ప్రాణాలను కాపాడాలని అఖిల భారత గోసంరక్షణ ఆందోళనోద్యమ కమిటి ప్రధానికి విజ్ఞప్తి చేసింది

ఎప్రిల్ 30వ తేదీనుండి నిరవధికనిరాహార దీక్ష జరుపుతున్న 20 మహాత్ములను ఢిల్లీ సమీపంలోని శివారు జైలులో నిర్బంధంలో వుంచాలని నివేదిస్తూ ఈ కమిటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి ఒక విజ్ఞాపనపత్రం సమర్పించింది

నిరాహారదీక్ష జరుపుతున్న వారిలో కొందరి పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉన్నది. 24 మంది మహాత్ములు ఇప్పుడు నిర్బంధంలో వున్నారు. వీరు హోంమంత్రి భవనం యెదుట నిరాహారదీక్షను జరుపుతున్నారు.

ఈ విజ్ఞాపనపత్రం ప్రతులను కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులకు, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కు పంపారు

ఈ సందర్భంలో వెంటనే చర్యలు తీసుకొనని పక్షంలో ఏ దురదృష్ట హేతువు వల్ల నైనా నిరాహారదీక్షలు జరుపుతున్న మహాత్ములలో కొందరు మృతి చెందినను. ఈ అందోళనోద్యమ తీవ్ర రూపం దాల్చుగలదని విజ్ఞాపనపత్రంలో హెచ్చరించారు. కాబట్టి ఈ విషయంలో ప్రధాని జోక్యం కలిగించుకొని గోవధను పూర్తిగా నిషేధించి, నిరాహార దీక్ష జరుపుతున్న మహాత్ముల గోవుల ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తిచేశారు.

మహిళామండలి, బాలవాడి భవనానికి మంత్రి శంకు స్థాపన

హైదరాబాద్. మే 26 (ఎ.ఎన్.ఎస్)

విద్యాశాఖమంత్రి శ్రీ ఎ. బలరామి రెడ్డి, తిరుపతిమారులో క్రిందటి శుక్రవారంనాడు మహిళామండలి బాలవాడి భవనాలకు శంకుస్థాపన చేశారు.

శ్రీ బలరామి రెడ్డి ఈ సందర్భంలో ఉపన్యసిస్తూ తిరుపతి దేవస్థానం బోర్డు రోడ్డు అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టాలని, కాలహస్తిలో యాత్రికులకు తగు సౌకర్యాలు సమకూరాలని చెప్పారు.

చిత్తూరు జిల్లాపరిషత్ అధ్యక్షుడు టి. బాగిరెడ్డి, తదితరులు కూడా ఈ సందర్భంలో ప్రసంగించారు.

నైజీరియాలో అన్ని రాజకీయ పార్టీలు రద్దు

లాగోస్ మే 26 (రాయిటర్)

నైజీరియా సైనిక ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీలను రద్దుచేసినట్లు పెడరల్ సైనిక ప్రభుత్వాధినేత దేశవ్యాప్తంగా ప్రసారం చేసిన రేడియో ప్రసంగంలో ప్రకటించారు

లాగోస్‌లో కేంద్ర కార్యవర్గమండలి వారంరోజులపాటు జరిపిన సమావేశంలో గొప్పకొన్ని నిర్ణయాలను పురస్కరించుకొని జాతీయ సమైక్యతను పాదిలాలనే ఉద్దేశ్యంతో ఈ చర్యలను నిర్ణయించినట్లు మేజర్ జనరల్ అగ్వియి - ఇరోనిసి తెప్పారు

రాజకీయ పార్టీలు మాతృదేశాన్ని పట్టేరు జాతులకు సంబంధించిన యూనియన్లు ప్రాంతీయసంస్థలు మొదలైన వాటిని కూడా రద్దుచేసినట్లు జనరల్ ఇరోనిసి ప్రకటించారు.

జనవరి 16వ తేదీనాటి సైనిక విప్లవానంతరం జనరల్ ఇరోనిసి పదవి స్వీకారం చేశారు. పిక్కుమంది మాజీ రాజకీయ నాయకులను నిర్బంధంలో ఉంచారు

ప్రాంతీయ ప్రభుత్వాలను ప్రధాని రద్దుచేసి అయన రెండు సంవత్సరాల పునర్విభజన కార్యక్రమాన్ని ప్రకటించారు. ఉత్తర మామూలు ప్రభుత్వాన్ని ఎప్పుడో ఒకసారి నెలకొల్పడానికి అయన వాగ్దానం చేశారు.

బీహార్‌లో ప్రాచీన గ్రంథ భాండాగారం

4వ ప్రణాళికలో ఏర్పాటుచేయదలచినట్లు సిన్హా ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 26

వాటుగవ ప్రణాళిక కాలంలో బీహార్‌లో చారిత్రక ప్రాధాన్యంగల ప్రాచీన గ్రంథ భాండాగారాన్ని నెలకొల్పదలచినట్లు బీహార్ మంత్రి శ్రీ సచ్చిదానంద సిన్హా నేడు ఇక్కడ తెప్పారు.

అమూల్యమైన ఈ చారిత్రక గ్రంథాలు, పత్రాలు ప్రస్తుతం బీహార్‌లో పెట్రోల్ రిఫార్మరీ గదిలో పదిలపరచబడిఉన్నాయని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లోని చారిత్రక గ్రంథాలను, పత్రాలను చూడడానికి శ్రీ సిన్హా నగరానికి వచ్చారు. భారతదేశ మంత్రిలోను మధ్యప్రదేశ్, ఆంధ్రప్రభుత్వాలు మాత్రమే ప్రాచీన పుస్తక భాండాగారాలను నిర్వహిస్తున్నాయి.

సాంస్కృతిక వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ వి. వి. జి. రాజు, రాష్ట్ర ప్రభుత్వపు ఇతర అధికారులను శ్రీ సిన్హా ఇక్కడ కలుసుకొన్నారు.

పచ్చేయేడాది మరికొన్ని ప్రాంతాలలో నిర్బంధ విద్యాపథకం అమలు

హైదరాబాద్ మే 26 ఎ.ఎన్.ఎస్

రాబోయే విద్యాసంవత్సరం నుండి నిర్బంధ ప్రాథమిక విద్యాపథకం ఇంకా మరికొన్ని ప్రాంతాలలో ప్రవేశపెట్టబడుతుంది

1966వ సంవత్సరం జూన్ 1వ తేదీ నుండి శ్రీకాకుళం మున్సిపాలిటీ సరిహద్దులలో 6 నుండి 11 సంవత్సరాల వయోవర్గానికి చెందిన పిల్లలందరికి నిర్బంధ ప్రాథమిక విద్యాపథకాన్ని అమలు పరుస్తారు.

చిత్తూరు జిల్లాలోని పలమనేరు పంచాయతీ సమితి కూడా ఈవిధంగా అమలులోకి వస్తుంది.

మీనవోలులో అగ్ని ప్రమాదం: 200 గుడిసెలు దగ్ధం

(ఆంధ్రభూమి విలేకరి)

మదర, మే 26

ఇక్కడికి ఐదుమైళ్ల దూరానవున్న మీనవోలు గ్రామంలో ఈ నెల 23వ తేదీ పగలు 10-1 గంటలమధ్య సంభవించిన అగ్నిప్రమాదంలో సుమారు 200 ఇళ్లు దగ్ధమైనవి. కొన్ని పశువులు మరణించాయి.

ఈ ఇళ్లు రైతులకు సంబంధించినవి వాటిలో ఉంచిన ధాన్యం నిల్వలు ధ్వంసమైనవి. అగ్నిప్రమాదం సంభవించిందన్న వార్త తెలియగానే మదిర పట్టణంలోని వర్తకులు అగ్నిప్రమాద బాధితులకు ధాన్యాలను తదితర ఆహారవస్తువులను విరాళంగా యిచ్చారు ప్రమాదం సంభవించి తర్వాత అలకు తణంలో అగ్నిమాపకదళాలు మీనవోలు గ్రామానికి వచ్చి గ్రామస్థులకు సహాయం చేశారు

పచ్‌మర్ఢీలో 10వతేదీన రాష్ట్రీ సంగీత నాటక అకాడమీల సదస్సు

భోపాల్, మే 26 (పి. టి. ఐ)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పచ్‌మర్ఢీలో జూన్ 10వ తేదీన జరుగనున్న రాష్ట్రీ సంగీత నాటక అకాడమీల త్రైమాసిక సమావేశానికి అధ్యక్షత వహిస్తారని మధ్యప్రదేశ్ కళాపరిషత్ విడుదల చేసిన పత్రికా ప్రకటనవల్ల తెలుస్తుంది.

కేంద్ర సంగీత నాటక అకాడమీల మధ్య సన్నిహిత సహకారాన్ని పెంపొందించడానికి కేంద్ర అకాడమీ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రకటనలో తెప్పారు.

మరుసటివాడు ప్రధాని అఖిలభారత యువజన కాంగ్రెస్ మహాసభను ప్రారంభిస్తారు. ఈ మహాసభకు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు హాజరౌతారు.

బొంబాయి ఎ. ఐ. సి. సి తీర్మానంపై అతుల్యఘోష్ వ్యాఖ్య

మద్రాసు. మే 26 (యుఎన్ఐ)

బొంబాయి ఎ. ఐ. సి. సి. మహాసభలో వంటల తీర్మానపైన, వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలపైన ప్రవేశపెట్టిన తీర్మానాలు విప్లవాత్మకమైనవని కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యుడు. పార్లమెంటు సభ్యుడు శ్రీ అతుల్యఘోష్ నేడు వ్యాఖ్యానించారు.

ఈ రెండు తీర్మానాలవల్ల పేదలొంబాయి మహాసభ ప్రాధాన్యం గణనీయమైనది. మన దేశంలో నిజజీవితాలలో నూటికి 67 మంది వ్యవసాయంపైన ఆధారపడి జీవిస్తున్నప్పటికి కాంగ్రెస్ కూడా ఇటువంటి చర్యకు ఎన్నడూ పూనుకోలేదని ఆయన చెప్పారు.

పశ్చిమబెంగాల్ ఆహార పరిస్థితిని గురించి సమీక్షించగా. ఆహారసమస్య చాలా క్లిష్టంగా ఉన్నదని ఆయన సమాధానం చెప్పారు. ఆహార పైరులను పండించే భూములను భారీయెత్తున జనసమూహ పైరులు చేయడానికి మార్చుటవల్ల ఆహార రంగంలో క్లిష్ట పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌తో కూడా కలిసి నేటి ఉదయం ఇక్కడికి చేరిన శ్రీ అతుల్యఘోష్ రేపటిరోజున ఇక్కడ కాంగ్రెస్ యువజన మహాసభలో ఉపన్యసిస్తారు.

పొగత్రాగే వారు లేని గ్రామం

జైపూర్ మే 26 (యు ఎన్ ఐ)

జైపూర్ జిల్లాలోని పారాలు అనే గ్రామంలో ఇప్పుడు ఎవ్వరూ పొగత్రాగరు. అంటే ఆ పల్లెటూరి వారికి మొదటినుండి పొగత్రాగే అలవాటులేదని కాదు. ఆ చిన్న గ్రామంలోనే కనీసం 600 మంది పొగత్రాగడానికి అలవాటు పడ్డవారు ఉండేవారు. కాని గ్రామ పంచాయతి ప్రచారం ఫలితంగా వారంరోజులక్రితంగానే పొగత్రాగడం మానేశారు. ఇప్పుడు ఆ ఊళ్ళో బీడీలు కాని సిగరెట్లు కాని అమ్మరు. ఈ విధంగా ఆ గ్రామం దేటా 60 వేల రూపాయలు ఆదాచేయగలుగుచున్నది.

వియత్నామ్‌పై మన వైఖరి స్పష్టంచేయాలని ప్రధానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ మే 24 పిటిఐ

వియత్నామ్ సమస్య పరిష్కారానికి చొరవ తీసుకొని కృషిచేయాలని విదేశాంగ శాఖ వార్షిక నివేదికలో సూచించిన మార్గానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేయాలని కోరుతూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి అఖిలభారత సమైక్యతా సాధన భారతీయ సంఘం అఖిలభారత విజ్ఞాపన పత్రం సమర్పించింది.

అమెరికా ఒత్తిడివల్ల ఇండియా తన అలీన విధానానికి ఆచరణలో తిలోదకాలు వదలినదని ఆపేయా. ఆ పిశాలో సాగే ప్రచారాన్ని ఖండించాలని. వియత్నామ్ విషయంలో భారత ప్రభుత్వం తన విధానాన్ని స్పష్టపరచాలని కూడా ఆ విజ్ఞాపన పత్రంలో కోరారు. ఆ పత్రాన్ని నేడే పత్రికలకు విడుదల చేసారు.

మరో రష్యన్ కాస్మోస్ ఉపగ్రహ ప్రయోగం

మాస్కో మే 26 (ఎపి)

సోవియట్ యూనియన్ నిన్న కాస్మోస్ 119 ఉపగ్రహాన్ని ప్రయోగించినది ఉపగ్రహంలో పరికరాలన్నీ సక్రమంగా పనిచేస్తున్నాయని టాస్ వార్తాసంస్థ ప్రకటించినది.

ఇండియాకు సమష్టి అణ్వాస్త్రరక్షణకల్పనకు బ్రిటన్ ఆతృత

లండన్, మే 26 (రాయిటర్)

ఇండియాతోపాటు అణ్వస్త్రాలు లేని ఇతర రాజ్యాలన్నిటికి అణురాజ్యాలన్నీ కలిసి సమష్టిగా ఒక గ్యారంటీ లాంటిది అవ్వాలని బ్రిటన్ ప్రభుత్వం ఆశిస్తున్నదని ప్రధాని హెరాల్డ్ విల్సన్ నిన్న కామన్స్ సభలో చెప్పారు.

అణ్వస్త్రాలనుండి ఇండియాకు రక్షణ కల్పించాలన్న ప్రతిపాదన ఎంతవరకు అభివృద్ధిసాధించినదో తెల్పాలని కామన్స్ సభలో ఒక సభ్యుడు ప్రశ్నించగా విల్సన్ ఈ విషయంపై ఇంకా దీనితో సంబంధంగల ఇతరవిషయాలపై 18 రాజ్యాల నిరాయుధీకరణ సభలో పరిశీలనలు జరుగుతున్నాయని అన్నారు.

కామన్వెల్తు దేశాలకు బ్రిటన్ సహాయావకాశాలు సన్నగిలే సూచన

లండన్, మే 26 (రాయిటర్)

ఆర్థికంగా బ్రిటన్ ఎటూమెలలేని స్థితిలో ఉన్న కారణంగా కామన్వెల్తు దేశాలకు కొత్తగా బ్రిటన్ సహాయంఅందజేయజాలదనీ. ఈ పరిస్థితి కొంత కాలమైనా ఉండగలదని నేడు వెలువడిన వార్షిక నివేదిక ద్వారా తెలుస్తున్నది.

అయితే కామన్వెల్తు దేశాల అభివృద్ధి కార్పొరేషన్ సమీకరించిన 50 లక్షల స్టెర్లింగ్ పౌండ్ల మొత్తము. లెక్కల నుండి లభించి నేమకున్న మొత్తమూకలిపి ప్రస్తుత వాగ్దానాల మేరకు ఇవ్వవచ్చునని ఆ నివేదికలో పేర్కొన్నారు.

ఉద్యమ నిర్వహణకు బెంగాల్ వామపక్ష సంఘటన నిర్ణయం

కలకత్తా మే 26 (యు. ఎన్. ఐ)

ఆహార ధాన్యాల పరపరా కార్యక్రమాన్ని ప్రభుత్వం సక్రమంగా నిర్వహించేట్లుగా ఒత్తిడి తెచ్చే నిమిత్తం త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం కొనసాగించాలని పశ్చిమబెంగాల్ వామపక్ష ఐక్య సంఘటన నిర్ణయించింది.

ఈ ఉద్యమంవల్లకూడా పని జరగకపోతే జూలైలో ప్రత్యక్ష చర్యకు తలపడడానికి ఈ సంఘటన మరో ప్రక్కన సన్నాహమవుతున్నది.

ఖమ్మంలో వడదెబ్బవల్ల ఎనమండుగురి మృతి

(ఆంధ్రభూమి విలేకరి)

ఖమ్మం మే 26

గత రెండురోజుల [illegible] వడగాడ్పులకు [illegible] మంది మృతిచెందారు. వడదెబ్బ [illegible] నిమిత్తం ఇక్కడ జిల్లా [illegible] తర్వాత ఒకరు [illegible] మరణించారు. ఖమ్మం పట్టణ మున్సిపాలిటీ పరిధిలో ఇద్దరు పిల్లవాళ్లు. సమీపాన ఇద్దరు పిల్లవాళ్లు. చనిపోయారని గాంధీచౌకు సమీపాన ఒక కాలనీకి వడగొట్టగా చికిత్సనిమిత్తం ఒక వైద్యవేటు ఆస్పత్రిలో చేర్చారు.

ఆస్పత్రిలో ఆ కాలనీకు కోలుకొంటున్నాడు. గుట్టల బజారు ప్రాంతంలో ఒకరు వుల ఇటీ ఇద్దరు ఎండలో నడచి వచ్చిన మరో గ్రామస్థుడు నడకొట్టి మరణించాడు. వడగాడ్పులవల్ల ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు.

ఉదయం 10 గంటలకు వీధులలో జనం తిరగడం లేదు. ఉష్ణోగ్రత 119 డిగ్రీలు నుండి 120 డిగ్రీలకు పెరుగుతున్నది. అర్ధరాత్రి దాటేవరకు వడగాడ్పులు వీస్తున్నవి. దినంకొద్దీ మంచినీటి కొరత మిక్కుటంగా ఉన్నది.

విదేశాంగ కార్యదర్శితో కెనడా హైకమిషనర్ చర్చలు

న్యూఢిల్లీ, మే 26 (యు ఎన్ ఐ)

ఢిల్లీలోని కెనడా హైకమిషనర్ రోవాల్డ్ మిచ్నర్ నిన్న విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ టి కె కపూర్‌ను కలుసుకొన్నప్పుడు వియత్నామ్, లావోస్‌లో అంతర్జాతీయ పర్యవేక్షక సంఘాల పనిగురించి చర్చించారు.

ఇండియా ఈ కెనడా పర్యవేక్షక సంఘాల అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్నది. కెనడా పోలెండ్ ఈ సంఘాలలో సభ్యదేశాలు.

కాశ్మీర్ హైకోర్టులో బక్షీరిట్ కొట్టివేత

శ్రీనగర్ మే 26 పి టి ఐ

బక్షీగులామ్ మహమ్మద్‌కు వ్యతిరేకంగా వేయబడిన ఆరోపణల విచారణ జరపడానికి నియామకమైన రాజగోపాల అయ్యంగార్ కమిషన్ తన పరిధిని దాటి వెళ్లి చెలాఖరు వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు చల్లదేరదనే రిట్ పిటిషనను జమ్మూ కాశ్మీర్ హైకోర్టు ఫుల్ బెంచి నేడు తోసి పుచ్చింది.

కాశ్మీర్ మాజీ ప్రధాని బక్షిగులామ్ మహమ్మద్ లిబర్టేటివ్ కాన్స్టిట్యూషన్ శ్రీ మదన్‌లాల్ ఖరయలూ జారీచేసిన రిట్ పిటిషనను కొట్టివేశారు.

47 మంది మిజో విద్రోహుల అరెస్టు

అగర్తలా, మే 26 (యు.ఎన్.ఐ)

గత కొద్ది రోజులలో 47 మంది మిజో తిరుగుబాటుదార్లను అరెస్టు చేశారు. త్రిపుర మిజో కొండల వద్ద ప్రాంతంలో ఈ అరెస్టులు జరిగాయి. మిజో కొండలలోకి జారిపోవడానికి వారు ప్రయత్నించారని తెలుస్తున్నది.

హజారిబాగ్ జిల్లాలో వడదెబ్బవల్ల నలుగురి మరణం

హజారిబాగ్, మే 26 (పిటిఐ)

హజారిబాగ్ జిల్లాలోని హజారిబాగ్ పట్టణంలో ఇద్దరు రామ్‌గఢ్‌లో ప్రత్యేక పట్టణాలలో ఒక్కొక్కరు మొత్తం నలుగురు వ్యక్తులు వడదెబ్బ తగిలి మరణించినట్లు నిన్న ఇక్కడ అధికారికంగా తెలిసినది. 16 రోజులుగా ఈ జిల్లాలో తీవ్రవడగాడ్పులు వీస్తున్నాయి.

ఖమ్మంనుండి వీణవంక గ్రామానికి ఎక్స్‌ప్రెస్ బస్సు

వీణవంక మే 26

ఆర్. టి. సి సంస్థ ఈనెల 28 నుండి ఖమ్మం-వీణవంక మధ్య ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసు నిర్వహిస్తున్నట్లు పేర్కొంటూ వీణవంక పంచాయతి అధ్యక్షుడు శ్రీ మదాకర్ రెడ్డి ఒక ప్రకటన చేశారు. వీణవంక గ్రామంవారు ఎక్స్‌ప్రెస్ బస్సులను నడుపుతున్నందుకు ఆయన రోడ్ రవాణా కార్పొరేషన్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ బస్సు ఉదయం 8 గంటలకు ఖమ్మంలో బయలుదేరి 10-30 గంటలకు వీణవంకకు వస్తుందని తిరిగి 11 గంటలకు వీణవంక నుండి బయలుదేరి పాయంత్రం 5 గంటలకు ఖమ్మం చేరుతుందని శ్రీ మదాకర్ రెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొనవలసిందని ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

విడిపోతున్న ఉచ్చు

పూనా మే 26 యు.ఎన్.ఐ

"రోజులు గడుస్తున్నకొద్దీ నేను తరిపోకొని ప్రాణత్యాగం చేసే అవకాశాలు నన్నగిల్లుతున్నాయి" అని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నిన్న ఇక్కడ అన్నారు.

రెండేళ్ళలో ఆహార సమస్యను పరిష్కరించవలసిన పక్షంలో తిరోగమనంలోపడడం ద్వారా ఆత్మహత్య చేసుకుంటానని లోగడ శ్రీ నాయక్ ప్రకటించి ఉన్నారు.

గత కొన్నిరోజులుగా పరిస్థితులలో వచ్చిన మార్పులనుబట్టిచూస్తే తాను ప్రాణం దక్కించుకునే అవకాశాలు కానవస్తున్నాయని ఆయన అన్నారు. ప్రధానమంత్రి హోదాలైన బహిరంగ సభలలో మాట్లాడుతూ నాయక్ అలా అన్నారు.

ఫ్రాన్స్‌నుండి కోటి ప్రాంకుల రుణం

పారిస్. మే 26 (రాయిటర్)

ప్రస్తుతపు ఆహార కొరత పరిస్థితులను ఎదుర్కొనడానికై భారత దేశానికి ఫ్రాన్స్ కోటి ప్రాంకులు రుణంగా ఇవ్వనున్నదని ప్రెంచి ప్రభుత్వ ప్రతినిధి తెప్పారు.

ప్రకటన

1966 జూన్ 1వ తేదీ నుంచి

మా హైదరాబాద్ ఆఫీసు పాత ఫీల్‌ఖానా నుంచి 4-1-586 ట్రూప్‌బజార్, హైదరాబాద్‌కు మార్చబడుతోంది.

ఆ రోజు నుంచి ఆ చిరునామాలో మాతో సంప్రదించమని కోరుతున్నాము.

యూనివర్సల్ చిట్ ఫండ్స్ (రిజిస్టర్డు)

4-1-586, ట్రూప్‌బజార్, హైదరాబాద్

నోటీసు

దిగువ తెలిపిన వివిధ రకాల భారీ గోదాంసంచులను కొనవలసిందిగా కోరుతున్నాము. టెండరు సంచిలో 1966 జూన్ 2వ తేదీన ఉదయం 11 గంటలలోగా తీసుకుంటారు. టెండరింగులో ఎక్కువగా కోటేసిన వారికి సంచులను విక్రయించాలన్న నియమం స్టోర్సుకు సమ్మతం లేదు.

వ. నెం.	వివరాలు	పరిమాణం
1.	ఆహార ధాన్యాల సంచులు	9 922
2.	ప్రభుత్వ బియ్యం సంచులు	9 871
3.	అక్కుళ్లు బియ్యం సంచులు	28
4.	వంటకార సంచులు	1,575
5.	గోధుమ సంచులు	3 292
	మొత్తం	24 688

(సం) బిజినెస్ మేనేజర్

ది గెజెట్ హైదరాబాద్ సెంట్రల్ కన్‌జ్యూమర్స్ కోఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్, హైదరాబాద్

(ఆర్ - 8747)

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం:

126 నరోజినీదేవిరోడ్, సికిందరాబాద్

నోటీసు

1966 జూన్ 1వ తేదీనుంచి వాటాల బదిలీకి సంబంధించిన పని, వాటా సర్టిఫికేటును విడదీసి, సమీకృతం చేసే పని, ఇంకా ఈ కంపెనీ వాటాలకు సంబంధించిన ఇతర అన్ని పనులు 126, నరోజినీదేవిరోడ్, సికిందరాబాద్, ఆంధ్రప్రదేశ్ చిరునామాలోవున్న మా రిజిస్టర్డ్ కార్యాలయంలో నిర్వహించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఫర్ కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్

డోనాల్ ఎ. మికెల్,

సెక్రటరీ

తేదీ : మే 26, 1966

Printed by K. R. Parabhiram B.A for the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.B. Editor: Gora Sastry.

ఆకాశవాణి

శనివారం 28-5-1966

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ॥ 6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ 6-10 భక్తి రంజని (విజయవాడమండి కిలె) 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మా కిము క్తావళి 6-60 వాద్యగోష్ఠి, లయ విన్యాసములు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత కచేరి (విజయవాడమండి కిలె)7-45 మంగళసంగీత 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 విజయవాడవలె 9-00 వాతావరణసూచన. ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమము 1-00 తరుణ భారతి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రపథ్ పే 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన మధుర సంగీతం 2-10 చహాల్ పహాల్ 2-20 ఉర్దూలో కార్యక్రమము 3-00 కన్నడ శ్రోతలకు 3-15 మరాఠీ శ్రోతలకు 3-30 బాలానందం. 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-30 స్థానిక ప్రకటనలు 6-35 విజయవాడ వలె 6-00 ఆంగ్లములో వార్తలు6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ (హైదరాబాద్ కడపలు మాత్రమే) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 పస్తుతాంశం 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-25 ముఖ్య ప్రకటనలు, విశ్రామ సంగీతం 7-30 పుస్తక సమీక్ష (సంగీతం (హిందీ) 7-45 దేశభక్తి పాత్రలు పాటిక 8-00 ఆదర్శ భారత్ శేద్రష్ట్ర- పెహ్రూ ప్రసంగం (హిందీ) 8-10 పరిచయపుస్తకం 8-20 ప్రసంగం (ఉర్దూ) 8-40 మోగుబాయ్ కుర్డికర్ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి కిలె) 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 వాతావరణ సూచన. అనగణమన ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

కడప

388.3 మీ (900 కిలోహెర్జ్)

సా॥ 6-30 నుండి రా॥ 10-35 వరకు శనివారములు మాత్రము

సా॥ 6-30 నుండి రా॥ 11-05 వరకు

విశాఖపట్నం

332.6 మీ (930 కిలోహెర్జ్)

సా॥ 6-30 నుండి రా॥ 9-30 వరకు

89.4ఎ మీ (3355 కిలోహెర్జ్)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 5-00 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలో హెర్జ్)

8-00 హైదరాబాద్ ఎ వలె 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్జ్)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 గానమధుర 2-20 లలిత సంగీతం 2-30 మంజా బలరామశర్మ; వేణువు 3-30 హైదరాబాద్ వలె 4-00 ప్రసార సమాప్తి.

(60.12 మీ 4990 కిలోహెర్జ్)

సా॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వలె 8-20 నుండి సంగీతం 9-30 హైదరాబాద్ ఎ వలె 11-05 వాతావరణ సూచన, అనగణమన, ప్రసారసమాప్తి.

విజయవా